


# వేదం

**— బీరరాజు —**

రోడ్డుదాటి బంగళాదగ్గరకొచ్చిన శాస్త్రి తలపైకెత్తిచూశాడు. రోడ్డుకి వంద గజాల దూరంలో ఓ చిన్న గుట్ట గుట్టమీద ఒకే ఒక్క బంగళా. బంగళాకి వెళ్ళడానికి వెడల్పాంటి రాళ్ళతోవేసినమెట్లు. మెట్లపై అక్కడక్కడ పిచ్చిగా పెరిగిన మొక్కలు. మెట్లెక్కి పైకి చేరుకొన్నాడు శాస్త్రి.

"నువ్వక్కడికి వెళ్ళడానికే నిశ్చయించుకున్నావా?" చేతిలోని సిగరెట్ పీకని ఏష్ ట్రేలో నొక్కివదేస్తూ అడిగాడు సుధీర్.

"అవును" సీరియస్‌గా అన్నాడు శాస్త్రి కుర్చీలో సర్దుకు కూర్చుంటూ

అయితే నీకు చెప్పడం అనవసరం. వినని వాళ్ళకి చెప్పేకంటె ఏ చెట్టుకో పుట్టకో చెప్పడం మంచిది అన్నాడు సుధీర్ మళ్ళీ

"ఒరేయ్ ఎందుకంత యిదవుతావ్? వినాశకాలే విపరీతబుద్ధిః అన్నారు. వాడిష్టమొచ్చినట్టు తగలడమను" అన్నాడు మూర్తి కిటిగ జేసుకుంటూ.

"దీంట్లో మీరింత వర్రీ కావలసిందేమిటో నాకర్థం కావడం లేదు నాకిక్కడ చదువు సరిగ్గా సాగడం లేదు కొంచెం ప్రైవసీగా వుంటుందని అక్కడ కెడతానంటే ఏవిటి మీ గోల? అయినా, నేనక్కడకు పోయి పర్మనెంటుగా కాపురం పెడతానంటున్నానా? జస్ట్ ఫర్ టైమ్ పేక్ అంతే:" అన్నాడు శాస్త్రి

అతని మాటలకు సుధీర్, మూర్తి మవునంగా అతని వైపు చూస్తూ కూర్చున్నారు.

వాళ్ళు ముగ్గురు- మూడు ప్రదేశాల నుంచి ఆ వూరికి కాలేజీ చదువు నిమిత్తమై వచ్చారు ముగ్గురిదీ ఒకే గ్రూపు కాకపోయినా, కాలేజీ ఎలక్షన్ల పుణ్యమా అని విడదీయలేని మిత్రత్రయం అయిపోయారు

హాస్టల్‌లో చదువు సాగడం కష్టమని గ్రహించిన వాళ్ళు వూళ్ళో ఓ అద్దెగదిని సంపాదించారు. హోటల్ నుంచి క్యారియర్ తెప్పించుకు తింటూ, వారానికి మూడు సినిమాలు లాగించేస్తూ జీవితాల్ని అతి సరదాగా గడిపేస్తున్నారు

ముగ్గురిలో — మూర్తి, సుధీర్‌లది మరీ జల్సా మనస్తత్వం. వాళ్ళు రూమ్‌లో వుండేదే బహు తక్కువ. వున్న సమయంలో కూడ ఒకరిమీద ఒకరు జోకులేసుకుంటూ చాల హుషారుగా వుంటారు

శాస్త్రి -ఓ చిన్న రచయిత ఆదర్శ భావాలుగల వ్యక్తి. తను నమ్మేందే వేదం అన్న మొండి పట్టుదల కూడ అతనిలో లేకపోలేదు. పైగా అతను హేతువాది నాస్తికత్వాన్ని బోధించే ఎన్నో గ్రంథాలు అతని పెట్టెనిండా వున్నాయి.

ఈ విషయంలోమాత్రం మూర్తి, సుధీర్‌లు శాస్త్రితో చచ్చినా ఏకీభవించరు. ఎన్ని వెధవ్వేషాలేసినా ప్రొద్దుటే లేచి దేవుని పటం ఎదురుగా నిలబడి రెండు చెంపలు పట పట వాయించేసుకుని, నాల్గుగుంజీలు తీసేసి క్రితం రోజు చేసిన పాపాలన్నింటినీ ఓ అరగంటలో ప్రక్షాళనం చేసుకుని తేలిగ్గా వూపిరి పీల్చేసుకుంటారు.

శాస్త్రి వాళ్ళిద్దర్నీ చూసి చిన్నగ నవ్వుకుంటాడే తప్ప వాళ్ళనేమీ అనడు.

రెండు సంవత్సరాలనించీ వాళ్ళా గదిలో కాపురం చేస్తున్నా, వాళ్ళ మధ్య పొరపొచ్చాలనేవి రాలేదు

అయితే పదిరోజుల క్రిందట శాస్త్రి తీసుకున్న నిర్ణయం వాళ్ళతో చెప్పడంతో ఎన్నడూ లేనిది మూర్తి సుధీర్‌లలో అలజడి బయలుదేరింది

ఆ నిర్ణయం-శాస్త్రి వేరే గది తీసుకుని ఉండడం ఆ నిర్ణయం విన్న మూర్తి సుధీర్‌లు ఎక్కడ నించున్న వాళ్ళు అక్కడే శిలా ప్రతిమల్లా వుండిపోయారు.

వాళ్ళసి అలా చూసిన శాస్త్రికి కొంచెం బాధ కల్గినా "ఏవిటలా అయిపోయారు? టేకిట్ ఈజీ" అన్నాడు నవ్వుతూ.

ముందుగా తేరుకున్న సుధీర్ "ఒరేయ్‌శాస్త్రీ ఈ బుద్ధి నీకే పుట్టిందా? లేక ఏ మహాత్ముడైనా బుర్రలోకి ఎక్కించాడా?" కోపంగా అన్నాడు

"ఇంతకాలమూ లేనిది అకస్మాత్తుగా నీకీ ఆలోచనెలా వచ్చిందిరా? మా స్నేహం నీకంత చేదైపోయిందా," బాధగా అన్నాడు మూర్తి.

"పిచ్చి పిచ్చిగా వాగకండిరా మీతో నాకు అభిప్రాయ భేదాలేమిటి? అటువంటివి కలలో కూడా రావు" నవ్వుతూ అన్నాడు శాస్త్రి

"మరయితే నువ్వెందుకు వెళ్ళిపోవాలనుకుంటున్నావ్?" సుధీర్ అడిగాడు.

"మీకు తెల్సు. నేను కథలు రాస్తానని ఇక్కడ గదిలో ఏకాగ్రత కుదరడం లేదు. కొంచెం ప్రశాంతమైన ప్రదేశమయితే అన్ని విధాల బావుంటుందని అనుకుంటున్నాను

"నిజం చెప్పాలంటే మనదేశంలో రచయిత వెనుకబడిపోవడానికి గల కారణాల్లో ఇదీ ఒకటని అనుకోవచ్చు

"ఎన్నో భావాలు ఎంతో రమ్యంగా చిత్రీకరించాలనుకునే ఎంతో మంది రచయితలకు సరియైన సమయం దొరక్క. దొరికినా ఇంట్లో, పిల్లలగోలతోనో, పెద్దవాళ్ళ అరుపులతోనో పక్కింటి వాళ్ళ రేడియో గరగరలతోనో పెళ్ళాం సాధింపులతోనో ప్రతినిత్యం జరిగే పోరాటంతో అలసిపోయి తనలోని రచయితను తాత్కాలికంగా పీక నొక్కి చంపేస్తున్నాడు. తత్ఫలితంగా గొప్పరచయితలుగా పేరు పొందదగిన వాళ్ళు అజ్ఞాతంగా వుండిపోతున్నారు" అన్నాడు శాస్త్రి ఉపన్యాస ధోరణిలో.

"ఆ సోదంతా ఎందుగ్గానీ నువ్వు చెప్పేదేదో సరిగ్గా చెప్పేడువ్" కోపంగా అన్నాడు మూర్తి

"చెప్పేదేముందిరా! మీకు తెల్సుగా. నేనే నిర్ణయం తీసుకున్నా అది చచ్చినా మార్చుకోనని" ఖచ్చితంగా చెప్పేడు శాస్త్రి

"ఒరేయ్ శాస్త్రీ! నువ్వెళితే వెళ్ళావు గానీ, ఆ దెయ్యాల కొంపకు మాత్రం వద్దురా ప్లీజ్ నా మాట విను కావలిస్తే వేరే గది దొరికే వరకు నువ్వీగదిలోనే ఉండు నేను, మూర్తిగాడు హాస్టల్‌లో ఎవడి రూమ్‌లోనైనా సర్దుకుపోతాం" అన్నాడు సుధీర్ బ్రతిమాలుతూ.

"దెయ్యాలూ లేవు భూతాలూ లేవు చదువుకుని కూడా అలా మాట్లాడాలంటే మీకు నామోషీగా లేదూ?" వాళ్ళ మాటల్ని తేలిగ్గా తీసుకుంటూ అన్నాడు శాస్త్రి.

వాళ్ళ మాటల్ని లక్ష్యపెట్టడని తెల్సుకున్న మూర్తి, సుధీర్‌లు "సరే నీ యిష్టం ఎక్కడకో తగలడు మమ్మల్ని మాత్రం అక్కడికి రిమ్మనకు" కోరస్‌గా పలికారు

శాస్త్రి నవ్వి వూరుకున్నాడు.

ఆ రోజు మధ్యాన్నమే తన సామాన్లు తీసుకుని శాస్త్రి బయలుదేరాడు

* * *

అది వూరికి చివరగానున్న ఓ పాడుబడిన బంగళాదాన్ని దెయ్యాల బంగళాగా ఆ వూరి ప్రజలు పిలుస్తూంటారు ఆ కొంపలా నిర్జనమైపోవడానికి వెనుక అనేక కథలు చెప్తుతూంటారు. ఆ కథల్లో ఒకటి —పూర్వం అది ఒక జమీందారుగారి భవనమనీ, దాంట్లో ఆయనతోపాటు, ఆయన ఒక్కగానొక్క కొడుకూ, కోడలు నివసిస్తూండేవారనీ, రసికుడైన జమీందారుగారు తాగినమైకంలో కొడుకుల్లేని సమయం చూసి ఓ రోజురాత్రి కోడల్ని బలవంతంగా చెరిచాడనీ, ఆ అఘాయిత్యాన్ని తట్టుకోలేని కోడలు ఆదేరాత్రి దొడ్డి వెనకనున్న బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందనీ, మైకం వదిలిన మామగారు పశ్చాత్తాపంతో కుమిలిపోయి తన దగ్గరున్న పిస్టల్‌తో కాల్చుకుని చచ్చిపోయాడనీ, భార్య, తండ్రి ఆ విధంగా పోవడంతో పిచ్చివాడైన ఆ జమీందారు కొడుకు దేశాలు పట్టిపోయాడని కొందరు చెబుతూంటారు



ఏది ఏమైనా రాత్రిళ్ళు అక్కడ ఓ ఆడ దెయ్యం తిరుగుతోందనీ. రాత్రి సమయంలో అటువైపు వెళ్ళినవాళ్ళని అది పట్టుకు పీడిస్తోందనీ అలా పట్టుకుని పీడించగా చచిపోయిన వ్యక్తులు ఆ వూళ్ళో చాలమంది వున్నారని అక్కడి ప్రజల నమ్మకం.

అందుకే ఆ ప్రాంతం సాయంత్రం ఐదు దాటితే నిర్జనమైపోతుంది.

రోడ్డుదాటి బంగళాదగ్గరకొచ్చిన శాస్త్రి తలపైకెత్తిచూశాడు రోడ్డుకి వంద గజాల దూరంలో ఓ చిన్న గుట్టగుట్ట మీద ఒకేఒక్క బంగళా. బంగళాకి పిళ్ళడానికి వెడల్పాంటి రాళ్ళతో వేసినమెట్లు మెట్లపై అక్కడక్కడ పిచ్చిగా పెరిగిన మొక్కలు మెట్లెక్కి ఐదు నిమిషాల్లో పైకి చేరుకున్నాడు శాస్త్రి

బంగళా పాతదైనా అలనాటి జమీందారీ వైభవాన్ని గుర్తుకుతెస్తోంది గోడలు మాసిపోయి పెచ్చులూడిపోయినా గట్టిగానే వున్నాయి కిందిగదిలో గచ్చుమీద రెండంగుళాల ఎత్తునమట్టి పేరుకుపోయి వుంది.

గుమ్మాల తలుపులు. కిటికీ రెక్కలు ఏ మాత్రం చెక్కుచెదిగిలేదు వాటిపై విపరీతంగా సాలెగూళ్లుకట్టడంవలన ఒకలాంటి దుర్గంధం వేస్తోంది

ముందు వరండా దాటితే వెనుక ఓ పెద్ద బెడ్ రూమ్ దాని పక్కనే యింకో చిన్న గది- ఆ గది వెనుకవైపు ఓ చిన్న వరండా. వరండా మెట్టుదాటితే వెనుక చిన్నతోట - తోటలో ఓ మూలపాడుబడిన ఓ బావి బావి పై భాగమంతా సాలెగూడ్లతో కప్పబడివుంది వాటి నన్నింటినీ ఛేదించుకుని చూస్తే ఎక్కడో కోతున కొద్దిగా నీళ్ళు కనపడుతున్నాయ్

బంగళా సంతటినీ పరీక్షించిన శాస్త్రి తన వెంట తెచ్చుకున్న చీపురుతో రెండు గదుల్నీ. కష్టపడి ఓ రెండు గంటల సేపు శుభ్రంచేసాడు. తనవెంట తెచ్చుకున్న డెట్టాల్ పీసాను అక్కడక్కడ తలుపులమీద గుమ్మరించాడు అగరొత్తుల పేకట్ విప్పి నాల్గుమూలలా నాల్గు అగరొత్తులు వెలిగించాడు

మడత మంచాన్ని కిటికీకి ఓ ప్రక్కగా వేసేసు దాని కింద తన ట్రంకు పెట్టె. కొన్ని పుస్తకాలు పెట్టేడు. గది మూలగా నీళ్ళకూజా పెట్టి దానిపై ఓ గ్లాసు బోర్లించాడు

అతనీ తతంగమంతా పూర్తిచేసేటప్పటికి సాయంత్రం ఐదున్నగదాటింది బట్టలు వేసుకుని బయటకు బయలుదేరాడు

రాత్రి భోజనంకానిచ్చి. టార్చిలైట్ సహాయంతో గదిలోకి అడుగుపెట్టినశాస్త్రి ఎందుకో అనుమానంవచ్చి సీలింగువైపు చూసాడు. గోడలకు వైరింగు అమర్చబడివుంది. అయితే బల్బు మాత్రంలేదు పెట్టెలో ఎక్కడో బల్బు వున్నట్టు గుర్తొచ్చి తీసి తగిలించాడు. లైటు వెలిగింది.

శాస్త్రి చిన్నగ నవ్వుకుని మనసులో అనుకున్నాడు "పాపం ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వాళ్ళకికూడ. ఈ కొంపంటే భయంలా వుంది. అందుకే దీని జోలికిరాలేదు."

ఆ రాత్రి చాలపేపటివరకు చదువుకుని. లైటార్పివేశాడు

* * *

ఎక్కడో దూరంగా గాజుల గలగల.

ఏదో పరిమళాలసుగంధం.. గజ్జెలసవ్వడి, ఆ సవ్వడి క్రమక్రమంగా దగ్గరవుతోంది.

మల్లెల .... గుభాళింపు .... మత్తెక్కించేలా వుంది.... ఎదురుగా.... అద్భుతమైన సౌందర్య రాశి ...

వెన్నెల్లో తాజ్‌లా.... అజంతా శిల్పంలా.... సోయగాలుపోతూ. మెరిసిపోతోంది....

నిమిషాలు క్షణాల్లోకి వచ్చేసాయి.

"ఎవరునువ్వు ?" అడిగాడు శాస్త్రి

"అదేం ప్రశ్న ? కనబడ్డంలేదూ?"స్వరంలో కోయిలలు.

"నువ్వు....దయ్యానివా?" మళ్ళీ అడిగాడు. ఆ మాటలకు కిసుక్కున నవ్వింది.

"పిచ్చివాడివిలా వున్నావ్ ? నన్ను చూస్తూ కూడ అలా అడుగుతావేం ? నీ కంటికి నేను దెయ్యంలా కనపడుతున్నానా ?" గోముగా అడిగింది.

"అది సరేగానీ. యింతరాత్రివేళ. వంటరిగా యిక్కడికెందుకొచ్చావ్ ! నీకు భయం వేయలేదూ ?"


"బావుంది....నా కిష్టమైన ప్రదేశానికి వెళ్ళడానికి పగలేమిటి ? రాత్రేమిటి ? అయినా నువ్వుండగా నాకు భయమేమిటి ?" అతను ఏం మాట్లాడలేదు.... ఓ పదిక్షణాల తర్వాత. "శాస్త్రీ. నువ్వు నాకునచ్చావ్....నన్ను పెళ్ళిచేసుకోవూ ? ప్లీజ్"

ఆ మాటలకు అతను వులిక్కిపడ్డాడు "నా పేరు నీకెలా తెలుసు ?" ఆశ్చర్యంగా అడిగాడు

"బావుంది.... పేరు తెల్సుకోడం అంత కష్టమైనపనా ?" నవ్వుతూ అంది

"చెప్పు ...నన్ను పెళ్ళిచేసుకోవూ ? నేను నీకు నచ్చలేదూ ?" మళ్ళీ అడిగింది.

బయటపడ్డ చేప :






కొడుతుంది

"బేబీ ఎవరైనా ఇంటికొస్తే వాళ్ళను ముద్దు పెటుకోవాలనీ. వెళ్తున్నప్పుడు టాటా చెప్పాలనీ చెప్పానాలేదా ?" అంది అరుణ

"గుర్తుంది" అంది బేబీ

"మరి పక్కింటి ఆంటీ వచ్చినప్పుడు నువ్వెందుకు చెప్పలేదు ?" అడిగింది అరుణ

"అమ్మో . అలాచేస్తే ఆంటీకొడ్తుంది. కావలిస్తే డాడీ నడుగు...." అంది బేబీ భయంగా.

—పి. సుబ్బారావు (విజయనగరం)



### వికలాంగుడు

వికలాంగుల సర్టిఫికెట్ తీసుకుని ఉద్యోగం ఇంటర్వ్యూకి వచ్చాడు విశ్వేశ్వరరావు.

ఆఫీసర్ ఆత్మారామ్ ఆ సర్టిఫికెట్ చూసి పెదవి విరిచాడు.

"చూడు బాబూ! ఉద్యోగాలివ్వడంలో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని మాకు తెలుసు కానీ నువు తెచ్చిన సర్టిఫికెట్‌లో 'విశ్వేశ్వరరావుకి బుర్రలేదు' అని వుంది బుర్రలేనివాళ్ళు వికలాంగులు కారు అయాంసారీ...." అన్నాడు ఆత్మారామ్.

—ఎమ్. బ్రహ్మానందం (విశాఖపట్నం)

"నచ్చితే మాత్రం. చేసుకోవాలని ఏక్క డుంది? .... నువ్వెవరివో ఎక్కడ్నుంచి వచ్చావో, నీ పుట్టుపూర్వోత్తరాలేమిటో అన్నీ .... తెల్సుకోవాలిగా?..."

"ఛీ.... మీ మగాళ్ళంతాయింతే, కోరివచ్చిన ఆడదంటే చులకనమీకు అందుకే నాకు మగాళ్ళంటే అసహ్యం...." కోపంగా అంది.

"అయితే మరి, నా దగ్గరెందుకొచ్చావ్?" అడిగాడు

"నువ్వందంగా వున్నావని...."

ఆమె మాటలకు అతను మాట్లాడలేదు.

"మనం ఇంచక్కా పెళ్ళి చేసుకుందాం.... యిక్కడే కాపురం వుందాం ఏం!" అంది.

"వూహూ.... లాభంలేదు ... నిన్ను చేసుకుంటే.... దెయ్యాన్ని చేసుకున్నానని... నన్నందరూ ఆడిపోసుకోరూ?"

"నన్నంతా. దెయ్యం మొగుడనిపిలవరూ?"

ఆ మాటలకు కోపంగా చూసింది ఆమె తర్వాత అంది. "అబ్బబ్బ.... దెయ్యం.... దెయ్యం.... దెయ్యం...."

"ఇంకోసారి ఆ మాట అన్నావంటే నిన్నేం చేస్తానో చూడు?" రెచ్చిపోతూ అంది.

"ఏం చేస్తావేం?"

"చంపుతాను"

"ఏది.... చంపు.... చూద్దాం?"

క్షణంలో తన పీకనెవరో పట్టుకుని పిసుకుతున్నట్టనిపించింది శాస్త్రికి వూపిరి ఆడటం లేదు.... గట్టిగా అరుద్దామనుకున్నాడు.... గొంతు పెగల్లేదు.... చివరి కెలాగె తేనేం శక్తినంతా కూడ దీసుకుని గట్టిగా అరిచాడు.

ఉలిక్కిపడి లేచాడు శాస్త్రి

"ఏమిటిది? తను యింత భయపడ్డాడు?" దెయ్యాలు-భూతాలు లేవని నిర్ధారణగా నమ్మే తనలో కూడ యింత మానసిక దుర్బలత్వం వుందా?

"ఇటువంటి బలహీనతల్ని జయించాలి" మనసులో గట్టిగా అనుకున్నాడు.

రెండు రోజులు గడిచాయి.

మళ్ళీ ఒకరోజు—

"శాస్త్రీ"

ఉలిక్కిపడ్డాడు ఆ పిలుపుకి....

ఎదురుగా అదే రూపం....

శాస్త్రీ! ప్లీజ్.... నన్ను క్షమించు.... ఆ రోజు ఆ వేళంలో నిన్ను చంపబోయాను.... నన్ను క్షమించవూ.... మంచం పట్టెమీద తల ఆన్చి ఆమె ఏడుస్తోంది.

ఆ మాటలకు శాస్త్రి విరగబడి నవ్వాడు.

"చూడు.... నా సంగతి నీకు తెలీదు.... నువ్వు.... నన్ను ప్రలోభ పెట్టలేవు.... నాలో ఆ బలహీనత లేదు.... నేను హేతువాదిని.... దెయ్యాలు, భూతాలమీద నాకు నమ్మకంలేదు. అదంతా మానవుల బలహీనత.... ఒక రకమైన మానసిక రుగ్మత...."

"దెయ్యాలు.... భూతాలు లేవంటూనే...." నువ్వు దెయ్యానివా?" అని నన్నెలా అడిగావ్? తెలివిగా ప్రశ్నించింది.

"అదా.... అది.... ప్రజలంతా అనుకుంటుంటారుగా అందుకని" ..అన్నాడు కొంచెంతడబడి.

రెండు క్షణాల తర్వాత, "మళ్ళీ అడుగుతున్నాను.... నిజంచెప్పు నువ్వెవరవు?" శాస్త్రి.

ఆమె ఓ నిముషం పేపు మాట్లాడలేదు. తర్వాత అంది "నేనో అతీతశక్తిని"

"అంటే?"

"తెలీదా? ఎన్నో పుస్తకాలు చదివానన్నావ్. హేతువాదినంటున్నావ్. ఆ మాత్రం తెలీదా?" మనోహరంగా నవ్వుతూ అంది.

"అయితే నాకటువంటి శక్తులమీదనమ్మకం లేదు." దృఢంగా అన్నాడు శాస్త్రి.

"అయితే. నువ్వు... నమ్మనంటావ్.... అంతేగా?" కోపంగా అంది

"ముమ్మాటికి అంతే!"

"చూద్దాం.... అయితే.... ఆమె విసురుగా వెళ్ళిపోయింది గెలిచిన ఆనందంతో.... తనలో తాను నవ్వుకున్నాడు శాస్త్రి.

* * *

నెలరోజులు గడిచాయి.

ఒకరోజు—సాయంత్రం ఆరైంది.

ఆకాశమంతా మబ్బులు పట్టివుంది. వూరంతా గాఢాంధకారమలముకుంది.

గది మధ్యలో స్టూలు పెట్టి, దానిమీద ఓ పెద్ద కొవ్వొత్తిని, కిటికీ బోలులు జాగ్రత్తగా బిగించి. రూమ్‌కితాళం పెట్టి హోటల్‌కి బయలుదేరాడు శాస్త్రి.

అతని భోజనం పూర్తయ్యేటప్పటికి సాయంత్రం ఏడు దాటింది రూమ్‌కి తిరుగు ముఖం పట్టాడు.

సన్నగా చినుకులు మొదలయ్యాయి.... వూళ్ళో ఎక్కడా కరెంటు లేదు.... అంతా చీకటి... చీకటి... తడుముకుంటూ నడుస్తున్నాడు.... శాస్త్రి

ఐదు నిమిషాల్లో చినుకులు పెద్ద వర్షంగా మారిపోయాయి వురుములు చెవుల్ని బ్రద్దలగొట్టేస్తున్నాయ్.... దానికి తోడు ఈదురుగాలి—

శాస్త్రి నడకవేగం పెంచాడు.

అతను దాదాపు... పరిగెడుతున్నాడు.... రూమ్ తలుపులు తీసిన శాస్త్రి ఆశ్చర్యంతో గుమ్మం పట్టుకుని నిలబడిపోయాడు.

—రెండు కిటికీ తలుపులు బార్లాగా తెరచి వున్నాయి. ఈదురుగాలికి అవి ధన్ ధన్‌మని కొట్టుకుంటున్నాయ్ గాలితోపాటు వచ్చిన చినుకులు రూమ్‌ని సగంపైగా తడిపేశాయ్.

గది మధ్యలో కొవ్వొత్తి మాత్రం దేదీప్యమానంగా వెలుగుతోంది. ❋


ఖటావ్ మిల్లు వారి

★ 100% పాలియస్టర్ చీరలు.

★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు

★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు

★ డ్రస్ మెటీరియల్సు, బెడ్ దుప్పట్లు

★ స్కూలు యూనిఫారంలు — వగైరాలకు

విజయ షో రూమ్

ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షో రూమ్

J.D. హాస్పటల్ రోడ్డు,

గవర్నరుపేట...... విజయవాడ - 2.

